పదవి ఓ మంత్ర దండం. అది చేత నున్నంత వరకూ చేస్తున్న తప్పుడు పనులకు రక్షణగా ఉంటుంది. మరి అది చేజారినప్పుడో?

ఆ ఆఫీసులో అప్పుడే అడుగు పెట్టిన సురేష్ ఎప్పుడూ చూసే సీటు వేపే ఓసారి చూశాడు.

ఖాళీగా ఉంది సీటు.

"ధర్మయ్యా!" అని గట్టిగా పిలిచాడు అటెండర్‌ని.

"ఏంటి బాబుగారూ?" అంటూ ముందొచ్చి నుంచున్నాడు. అటెండర్ ధర్మయ్య.

"అసిస్టెంట్ మేనేజర్ వీరాస్వామి ఆఫీసుకు ఇంకా రాలేదా?" కోపంగా అడిగాడు.

"ఇంకా రాలేదు బాబుగారూ!" అని సమాధాన మిచ్చాడు ధర్మయ్య.

"ఛీ! వీరాస్వామికి అసలు బుద్ధి లేదు. టైం పది దాటిపోయింది. ఇంకా ఆఫీసుకు రాలేదు. ఇది ఆఫీసు అనుకుంటున్నాడో, లేక ఇల్లు అనుకుంటున్నాడో. అతను చెయ్యవలసిన వర్క్ బోల్డంత పెండింగ్‌లో ఉంది. ఇవన్నీ ఎప్పుడు చేస్తాడు? అసలు ఆఫీసుకు ఎప్పుడు వచ్చి, ఎప్పుడు వెళతాడో అతనికే తెలియదు. ఇక లాభం లేదు. అతనికి తగిన గుణపాఠం చెప్పాలి. అతను రాగానే నా దగ్గరకు రమ్మను" అని అటెండర్‌కి చెప్పి కోపంగా వెళ్ళిపోయాడు సురేష్.

అప్పటిదాకా మేనేజర్ రాకతో గౌరవసూచకంగా నుంచొని ఉన్న ఆఫీసు స్టాఫంతా, ఒకరి తరువాత ఒకరు కూర్చుంటూ నిట్టూర్చుకోవడం మొదలుపెట్టారు.

ఎందుకంటే వాళ్ళు రోజూ ఉదయాన్నే ఆఫీసుకు రాగానే సురేష్ నోటినుంచి వినే మాటలివి. 'వీరాస్వామిని సస్పెండ్ చేస్తాను. డిస్మిస్ చేస్తా'నని స్టాఫ్ ముందు నానా హంగామా చేసి రూమ్‌కి వెళ్ళిపోతాడు. తీరా వీరాస్వామి రాగానే అతని ముందు పిల్లి అయిపోతాడు.

దానికి ఒక కారణ ముంది. వీరాస్వామి తండ్రి రంగాస్వామి సంవత్సరం కిందట ఈ ఊళ్ళో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేసేవాడు. వీరాస్వామి మాత్రం రోడ్ల మీద స్నేహితులతో చెడు తిరుగుళ్ళు తిరిగేవాడు. అతనికి లేని అలవాటంటూ ఏదీ ఉండేది కాదు. ఎలాగైతేనేం, కాపీ కొట్టి చదువును డిగ్రీ చివరి సంవత్సరం దాకా లాక్కొచ్చాడు. కానీ దురదృష్టవశాత్తూ ఆ చివరి పరీక్షలలో కాపీలు బయటపడి ఆ పరీక్ష తప్పాడు.

వీరాస్వామికి భీమన్నస్వామి అనే పెదనాన్న ఉండేవాడు. అంటే అతని తండ్రి రంగాస్వామికి అన్నయ్య. రాజకీయాలలోకి దిగి ఎలక్షన్లలో అత్యధిక మెజారిటీతో గెలిచి ఆ ఊరికి ఎమ్.ఎల్.ఏ. అయ్యాడు. తరువాత అదృష్టం కలిసివచ్చి మంత్రి పదవిని అలంకరించాడు. అతని తమ్ముడు రంగాస్వామి హెడ్ కానిస్టేబుల్ నుంచి ఎస్.ఐ. అయిపోయి ఊరిని హడలగొట్టేస్తున్నాడు. ఇక గుమాస్తా ఉద్యోగానికి కూడా కొరగాని వీరాస్వామికి అసిస్టెంట్ మేనేజర్ ఉద్యోగం వచ్చేసింది. తన పెదనాన్న మంత్రి అన్న గర్వం ఎప్పుడూ ఉండేది అతనిలో. వీరాస్వామి ఉద్యోగం చేస్తున్నాడన్న మాటేగానీ ఏనాడూ ఆఫీసులో ఒక్క ఫైలు తిరగేసి ఎరగడు. అసలు ఆఫీసుకి కరెక్ట్ టైంకి రాడు. తన ఇష్టమొచ్చినప్పుడు వస్తాడు. ఇష్టమొచ్చినప్పుడు



కవితా మహేంద్రజాలం

డా. ప్రసాదరాయ కులపతి

అవధాన రంగంలో ఆధునిక కాలంలో ప్రసిద్ధి చెందిన సమర్థులైన అవధానులలో ఆచార్య శ్రీ బేతవోలు రామబ్రహ్మం పేర్కొనదగిన వారు. పద్య కవితకు ప్రశస్తిని నిలుపుతున్న కొద్దిమందిలో వీ రొకరు.

ఒకసారి ప్రకాశం జిల్లా మార్కాపురంలో 'భువన విజయం' జరుగుతున్నది. తిమ్మరుసుగా నే నిస్తున్న సమస్యలను అష్టదిగ్గజ కవులు పూరిస్తున్నారు. అప్పుడు సభలో నుంచి ఒక ప్రేక్షకుడు లేచి "మీరు సమస్య లిస్తున్నారు. వారు పూరిస్తున్నారు. అలా కాదు. నే నిస్తాను. ఎవరైనా పూరిస్తారా?" అని సవాలు విసిరాడు.

సాహిత్య సభలలో ఇటువంటి ఘట్టాలు ఎప్పుడో గాని రావు. అప్పుడు నేను చమత్కారంగా "సమస్యలు పూరించిన కవులకు రాయలవారు ఘన సన్మానం చేస్తున్నారు. మీరు కూడా అందుకు సిద్ధమేనా?" అన్నాను.

సభలో లేచి నిల్చున్న తర్వాత అతడు వెనుదీయదలచుకోలేదు. సహజంగా రసజ్ఞుడు కూడా. కనుక నే నిచ్చిన సమస్య పూరించిన వారికి నూటపదహారు రూపాయ లిస్తా నన్నాడు. అప్పుడు వెంటనే ముగ్గురు నలుగురు ఆ ప్రేక్షకు డిచ్చిన సమస్య పూరించారు. అందులో రామబ్రహ్మం గారు ప్రథములు.

ఆ సమస్య - పూరణ చూడండి.

"చెప్పిననున్ రమింప విది చెప్పకయున్ రమియింప వక్కటా!"

వరూధిని ప్రవరునితో సంభాషించిన సందర్భం తీసుకొని చేసిన దీ పూరణ -

ఉ॥ ఇప్పటి కీ మహానిని నేను వరూధిని నొంటి నుంటి వై
జిప్పిలు యౌవ నామృతము చేరల గ్రోలగ నిచ్చు చుంటి నో
యవ్వ! యిదేమి చిత్రమవురా! వలపోవక సిగ్గు వీడినే
చెప్పిననున్ రమింప విది చెప్పకయున్ రమియింప వక్కటా!

ఇక వివిధావధానాలలో పూరించిన కొన్ని సమస్యలను చూడండి!

సమస్య: *"కుండలు కొండ నెత్తె కనుగొన్న సురల్ వెరగంది చూడగన్"*

కుండలు కొండ నెత్తిన వన్న అసందర్భాన్ని తొలగించి రావణుడు సర్పరాట్కుండలుడైన శివుని కొండ నెత్తా డని సందర్భం చూపించి, చేసిన పూరణ పాండితీ ప్రతిభలకు చక్కని నిదర్శనం.

ఉ॥ చండతర ప్రభావమున చండ మయూఖుని గెల్చువాడు దో
ర్దండ కళాభిగుప్త నిజ రాక్షస వీరుడు రావణాఖ్యు డా
ఖండల వైరి ఘోరతర గాఢ తపంబును జేసి సర్ప రాట్
కుండలు కొండ కెత్తె కనుగొన్న సురల్ వెరగంది చూడగన్!

మరొక సమస్య : *'సారా తెమ్మనె రాఘవుండు హనుమన్ సంరంభ మేపారగన్!"*

సారా అనే పదాన్ని దీస్సారా! బాహుశక్తి గలవాడా అని సంబోధనగా మార్చి సంజీవి పర్వతాన్ని తెమ్మని లక్ష్మణుని మూర్ఛవేళ రాముడు హనుమంతుని కోరినట్లుగా భావాన్ని కూర్చి చెప్పిన చాతుర్యధుర్యమైన పూరణ గమనించండి!

శా॥ ఆ రక్షఃపతి పుత్రు డేసిన విష వ్యాసక్త బాణౌఘముల్
శ్రీ రామానుజు దాకి యాత డదె మూర్ఛిల్లెన్ సుషేణుండు హ
స్తారూఢిన్ గమనించి పల్కిన గతిన్ సంజీవి నూటాడి దో
స్సారా! తెమ్మనె రాఘవుండు హనుమన్ సంరంభ మేపారగన్!

వేరొక సమస్య:-

"సూర్యుం జూచిన తోడనే కలువ సంశోభించె నందంబుగన్!"

సూర్యుని చూస్తే కలువ ముడుచుకుంటుంది కాని వికసించి శోభిల్లదు. అయితే అస్తమిస్తున్న సూర్యుణ్ణి చూచి శోభిల్లుతున్నదని కవి చమత్కారం. వీక్షించండి!

శా॥ భార్యా భర్తల అంతరంగ కథలన్ భావింప నెవ్వారు శాం
దీర్యుల్ తెల్పుదు. సంజ వేళకు వరుం తేరుచో భామినీ
చర్యల్ చారు తరంబులై తగు నిరీక్షాపేక్ష నస్త్రాద్రిపై
సూర్యుం జూచిన తోడనే కలువ సంశోభించె నందంబుగన్!

కేవల సంధ్యా చిత్రాన్ని మాత్రమే కాక, అందులో ఒక మధుర శృంగార సూత్రాన్ని కూడా గ్రథితం చేసి రామబ్రహ్మం గారు రసరమణీయతను రంజిల్ల జేశారు.

ఇంకొక సమస్య:-

"వందేతెమ్ము తినంగ నంచు వలికెన్ బావండు పేరాసతో"

వందిని గాదు లడ్డూల గంవందేతెమ్ము అని పదవిభాగం జేసి ఏ విధంగా హాస్య లాస్యాన్ని సృష్టించారో కవి నైపుణ్యాన్ని పరికించండి!

శా॥ అందాల్ చిందెడు కార్తికంబున శమీఖ్యా తాగ నచ్చాయలో
బృందాల్ గట్టిన మత్తు లెల్లరును భక్షింపన్ పదార్థంబులన్
బృందంబందున నర్థ హెచ్చి యిటు రానీ రాని లడ్డూల గం
వం దే తెమ్ము తినంగ నంచు వలికెన్ బావండు పేరాసతో!

సినిమా నటి స్మిత పేరుతో ఇచ్చిన సమస్యకు చేసిన పూరణలో ఆమె స్మిత కాదు చంద్రికా స్మితయైన శారదా దేవికి వందన మాచరించ మని తెలిపిన రీతి చూడండి -

మ॥ అతులం బైన యశంబు నందు కొను మాహాల్ బూని కావ్యాళి ని
ర్మితి జేయన్ దొరకొందు వేని రసముల్ రీతుల్ ధ్వనుల్ గూర్చ నెం
చితివేనిన్ వినుమోయి నా వలుకు - వాక్రీమాతకున్ చంద్రి కా
స్మితకున్ వందన మాచరింపుము కవీ! సిద్ధించు నీ కోరికల్!

"అరే అ, తూరే తూ, పీరే పీ, జారే జా" దత్తపది భారతార్థంలో చెప్పమన్నప్పుడు ఆ తురుష్క పదాలను తెలుగులోకి మార్చి పూరించిన ప్రజ్ఞా ప్రాభవాలను చూడండి!

శా॥ ఆ రే యా మృగరాడ్పులున్ గెడవు మాహాన్ వాయు జుం డొక్కటే
తూరే తూరి గుభేలు మం చదిమెనత్యుగ్రాకృతిన్ వాని పెం
పీ రేపీ నిశి నెల్లవారలును నెంతే మెచ్చి కీర్తింత్రు మ
జ్ఞారే! జాతికి జీవగర్ర లివి వ్యాన ప్రోక్త నందర్భముల్!

ఆ రేయి + ఆ మృగ, పెంపు + ఈ రేపు + ఈ నిశి మొదలైన పద విభాగ పద్ధతిలో నేర్పుతో చేసిన కూర్పిది.

ఈ విధమైన అవధాన నైపుణిలోనే కాక భవ్య కావ్య రచన ద్వారా, విమర్శన గ్రంథ నిర్మాణం ద్వారా బేతవోలు వారు సమున్నతమైన స్థానాన్ని అందుకుంటున్నారు. ఆంధ్ర సరస్వతికి వీరి సేవలు మరింతగా ఉపయోగించగలవని ప్రాజ్ఞుల ఆశ.

★

వెళతాడు. తన పై అధికారులను కొంచెం కూడా గౌరవించేవాడు కాదు.

ఈ ఆఫీసుకు మూడు నెలల కిందట మేనేజర్‌గా కొత్తగా వచ్చాడు సురేష్. వచ్చిన కొత్తలో వీరాస్వామి ఇలా లేటుగా రావడం, వర్క్ చేయకపోవడం, తనకి కించిత్తు గౌరవం కూడా ఇవ్వకపోవడం గమనించిన సురేష్ - ఒక రోజు వీరాస్వామిని తన రూమ్‌కి పిలిచాడు.

"ఏమయ్యా వీరాస్వామీ! ఇది ఆఫీసు అనుకున్నావా, లేక కూరగాయల మార్కెట్టు అనుకున్నావా? ఎప్పుడు వడితే అప్పుడు వచ్చి వెళ్తున్నావు. అసలు వర్క్ చేయడం లేదు. నీ పై అధికారినైన నాకు నువ్వు ఇవ్వవలసిన గౌరవం కూడా ఇవ్వడం లేదు. ఈ ఆఫీసుకి మేనేజర్ నువ్వు కాదు నేను. ఇకనుంచి నువ్వు లేటుగా వచ్చినా, నా పర్మిషన్ లేకుండా బయటకు వెళ్ళినా పర్మనెంట్‌గా ఇంటికి వెళ్ళవలసి వస్తుంది జాగ్రత్త!" అని తిట్టి పంపించేశాడు.

ఆ పక్కరోజే సురేష్‌కి ఫోను వచ్చింది. ఆ ఫోను చేసింది ఎవరో కాదు సాక్షాత్తూ మంత్రిగారే.

"ఏమయ్యా మేనేజరూ! వీరాస్వామిని నానా మాటలూ అన్నావట. ఇంటికి పంపిస్తానని బెదిరించావట! ఏమిటి వేళాకోళంగా ఉందా? ఇంకోసారి అతనికి ఏమన్నా బెదిరింపులు, వార్నింగ్‌లు ఇచ్చావంటే ఇంటికి వెళ్ళేది అతను కాదు, నువ్వు!"

ఫోన్‌లో మంత్రిగారి మాటలు విన్న సురేష్ వణికిపోయాడు. అతని కళ్ళముందు తన తల్లిదండ్రులు, పెళ్ళి కావలసిన ఇద్దరు చెల్లెళ్ళు మెదిలారు. ఈ ఉద్యోగం ఊడిందంటే వాళ్ళందరూ అన్యాయ మవుతారు. ఎంతో కష్టపడి తెచ్చుకున్నాడు ఈ మేనేజర్ ఉద్యోగం. అప్పటినుంచి తన ఉద్యోగం ఊడుతుందేమో

అన్న భయంతో వీరాస్వామిని ఏమీ అనేవాడు కాదు సురేష్.

మేనేజరు పట్టు వదలగానే వీరాస్వామి ఆగడాలు మరీ ఎక్కువయ్యాయి. అసలు ఆఫీసుకు రావడమే మానేశాడు. రోజూ ఆఫీసుకు వస్తున్నట్టు హాజరు రిజిస్టర్‌లో వేయించుకుంటున్నాడు. ప్రతి నెలా ఫస్టు తారీఖుకు మాత్రం అందరికంటే ముందుగా వస్తాడు ఆఫీసుకి - అదైనా జీతం గురించి. వీరాస్వామి ఎటువంటి తప్పుడు పనులు చేసినా సురేష్ భయంతో పట్టించుకోవడంలేదు. అలా రోజులు గడుస్తూనే ఉన్నాయి.

** ** **

తలుపు కిర్రు మనడంతో తలెత్తాడు సురేష్. ఎదురుగా వీరాస్వామి తనను అడక్కుండానే వచ్చి సురేష్ ఎదురుగా ఉన్న సీట్లో కాలు మీద కాలేసుకొని కూర్చున్నాడు. జేబులో నుంచి సిగరెట్టు తీసి వెలిగించుకున్నాడు. పొగను రింగులు రింగులుగా వదులుతూ.

"ఏమిటి నన్ను పిలిచారట!" సురేష్‌ని అడిగాడు.

తన ముందు అలా కాలుమీద కాలేసుకొని కూర్చొని, సిగరెట్టు కాల్చుకుంటున్న వీరాస్వామిని చంపేయాలన్నంత కోపం వచ్చింది సురేష్‌కి. తన చెప్పుచేతల్లో ఉండవలసిన వాడు, తన పై అధికారి అని కొంచెం కూడా గౌరవం లేకుండా సిగరెట్టు తాగుతుంటే మనస్సు చివుక్కుమంది అతనికి. కానీ, ఇది రోజూ జరిగేదే. తన కోపాన్ని మనసులోనే నొక్కేసుకున్నాడు.

వెంటనే సర్దుకొని - "అబ్బే, ఏమీలేదు వీరాస్వామీ! నీ కేమన్నా సెలవు కావలిస్తే నన్నడిగి తీసుకో. పర్మిషన్ కావాలంటే నన్నడుగు ఇస్తాను. నువ్వు ఆఫీసుకి లేటుగా వస్తున్నావని, మానేస్తున్నావని కాదు నా బాధ. నీవు ఎప్పుడు ఆఫీసుకి వస్తావో, రావో తెలియక. నీవు చేయవలసిన వర్క్‌ని ఎవరికీ అప్పచెప్పక పెండింగ్‌లో ఉంచుతున్నాను. నీవు రావని తెలిస్తే నీ వర్క్‌ని ఇంకొకరికి అప్పచెబుతాను" అని చెప్పాడు సురేష్.

"అలాగేలే!" అంటూ విసురుగా లేచి వెళ్ళిపోయాడు వీరాస్వామి.

రోజులు గడిచేకొద్దీ ఆ ఆఫీసు స్థితి మరీ అధ్వాన్నంగా తయారయ్యింది. సురేష్ మాట ఎవరూ వినడం లేదు. ఆ ఆఫీసులో స్టాఫంతా వీరాస్వామి అండ చూసుకుంటున్నారు. అతనేం చెబితే ఆ పని చేస్తున్నారు. స్టాఫందరినీ ఇంటికి పిలిపించి ఇంటి పనులు చేయించుకుంటున్నాడు వీరాస్వామి. చెప్పిన పని చెయ్యకపోతే వాళ్ళ ఉద్యోగాలు ఊడతాయేమో అని వాళ్ల భయం. చివరికి అతని కాళ్లు కూడా నొక్కుతున్నారు. ఇలా పనులు చేస్తే వీరాస్వామి ద్వారా మంత్రిగారి దగ్గరనుంచి ఏమన్నా ఉపయోగం పొందవచ్చునని వాళ్ళ ఆశ. అందుకే ఎవరికి వారు శక్తి వంచన లేకుండా వీరాస్వామికి ఇంటా, బయటా పరిచర్యలు చేస్తున్నారు.

ఆ ఆఫీసును వీరాస్వామి ఏలసాగాడు. అతను

ఆంధ్రప్రభ సంక్రాంతి సంబరాలు

అటు దైవం పట్ల విశ్వాసం, ఇటు సిద్ధాంతం పట్ల విశ్వాసం.
ఇందులో ఒకటి మూఢ విశ్వాసం అయితే ఆ రెండో దానిని ఏమనాలి?
జవాబుకోసం చదవాలి -

'పాపులను ద్వేషించకు'

చెబితేనే ఫైళ్ళు ముట్టుకుంటున్నారు ఆఫీసు స్టాఫంతా. లేకపోతే ఏ పనీ చేయకుండా హాయిగా కూర్చుని ఊసులు చెప్పుకుంటున్నారు.

సురేష్ సెలవు పెట్టినప్పుడు సరేసరి. స్టాఫ్‌లో ఒక్కరూ ఆఫీసు ముఖం చూసేవారు కాదు.

ఎవరిని ఏమన్నా వీరాస్వామి ద్వారా మంత్రిగారి దగ్గరనుంచి తిట్లు, ఉద్యోగం ఊడుతుందేమో అన్న భయంతో సురేష్ ఎవరినీ ఏమీ అనడంలేదు.

రాను రాను ఆ బ్రాంచి ఆఫీసులో బోలెడంత వర్క్ పెండింగ్‌లో ఉండిపోయింది. సురేష్‌కు పై ఆఫీసర్ల నుంచి తిట్లు తినక తప్పలేదు.

"చూడు సురేష్! ఇప్పటివరకు నీ బ్రాంచ్‌లో ఏదో కొంత వర్క్ మిగిలిపోయినా ఊరుకున్నాం. ఆ లోకువ తీసుకొని స్టాఫ్‌ని సరిగా పని చేయించలేదు నువ్వు. అందుకే సగానికి పైగా ఫైళ్ళ లెక్కలు పూర్తిగా కాలేదు. అందుకే నీ కిది చివరి వార్నింగ్. మరొక్కసారి ఇలా జరిగితే నిన్ను సస్పెండ్ చేయవలసి వస్తుంది" అన్న ఎమ్.డి. మాటకు బెంబేలెత్తిపోయాడు సురేష్.

వీరాస్వామి గురించి ఎంత చెప్పినా వినిపించుకోలేదు వాళ్ళు. పైగా "అది నీ అసమర్థత" అంటున్నారు.

ఇక తను ఎటు అడుగు వేసినా మునగడం ఖాయం. వీరాస్వామిని ఏమన్నా అంటే ఉద్యోగం ఊడుతుంది. అతన్ని ఏమీ అనకపోతే పై అధికారులు చర్య తీసుకుంటారు. ఇప్పుడు తనేం చేయాలి?

ఏది ఏమైనా వీరాస్వామిని దారిలో పెట్టడంలోనే న్యాయ ముంది అనుకున్నాడు సురేష్.

"బోడి ఉద్యోగం పోతే పోయింది. తను చదివిన పెద్ద చదువుకు ఇంకో మంచి ఉద్యోగం రాకపోదు" అనీ అనుకున్నాడు మనసులో.

ఆ రాత్రి ఒక నిర్ణయానికి వచ్చేశాడు సురేష్. రేపటి నుంచి స్టాఫ్ అందరినీ క్రమశిక్షణలో పెట్టాలి. వీరాస్వామికి కూడా గట్టిగా పనిష్‌మెంట్ ఇవ్వాలి. అలా చేస్తే తన పెదనాన్నతో చెప్పి ఉద్యోగం ఊడగొట్టేస్తాడు. అయినా పరవాలేదు. తను చేసిన దాంట్లో న్యాయం ఉందన్న సంతోషం మిగులుతుంది.

ఇప్పటిదాకా తన మాట లెక్కచేయని స్టాఫ్‌లో కొందరికి ఇంక్రిమెంట్లు కట్ చేయడమో, లేకపోతే నెల రోజులు సస్పెండు చేయడమో చేయాలనుకున్నాడు.

వీరాస్వామిని నాలుగు తిట్టి సస్పెండ్ ఆర్డరు చేతికి ఇవ్వాలని అనుకున్నాడు.

ఆ మరునటి రోజు ఆఫీసులో అడుగు పెట్టిన సురేష్ ఆశ్చర్యపోయాడు.

వీరాస్వామి కరెక్ట్ టైంకి వచ్చి బుద్ధిగా పని చేసుకుంటున్నాడు. స్టాఫ్ అందరూ చక్కగా పని చేసుకుంటున్నారు.

సురేష్ వెళుతుంటే, వీరాస్వామి అందరితో పాటు తనూ లేచి "గుడ్ మార్నింగ్ సర్!" అని విష్ చేశాడు.

సురేష్ మరింత ఆశ్చర్యపోయాడు. ఇది కలా, నిజమా అనుకున్నాడు. ఎప్పుడూ కుర్చీలోనుంచి లేవని వీరాస్వామి, ఈ రోజు సవినయంగా లేచి తనకు విష్ చేశాడంటే విచిత్రమే మరి.

ఆఫీసంతా తేరిపార చూశాడు. నీట్‌గా అన్ని ఫైళ్ళూ సర్ది ఉన్నాయి. గోడలకు దుమ్ము, బూజూ ఏమీ లేదు. ఆఫీసంతా కళ కళ లాడుతూంది.

సురేష్‌కి ఇదంతా ఒక వింత లాగుంది. తను రాత్రి మనసులో అనుకున్నవన్నీ వదిలేద్దామనుకున్నాడు. ఇక నుంచి స్టాఫ్ బుద్ధిగా పని చేస్తుందన్న ఆశ కలిగింది అతనిలో.

అక్కడ నుంచి వెళ్ళి తన రూమ్‌లో కూర్చున్నాడు. కానీ, అతని మనసుకి ఈ విషయం అంతు చిక్కడం లేదు. వీరాస్వామిలోనూ, స్టాఫ్‌లోనూ హఠాత్తుగా ఇంత మంచి మార్పు ఎలా వచ్చిందో అతని కేమీ అర్థం కావడంలేదు. ముఖ్యంగా వీరాస్వామిలో అంత మంచి మార్పు వచ్చిందంటే అతనికి నమ్మబుద్ధి కావడంలేదు.

కొంపతీసి వీళ్ళందరూ నన్ను ఏడిపించడానికి పన్నాగం పన్నలేదు కదా!" అనుకున్నాడు మనసులో.

నెమ్మదిగా ఒక నిట్టూర్పు విడిచి, పక్కనే ఉన్న పేపరు తిరగేస్తూ టక్కున ఆగిపోయాడు సురేష్.

అసలు విషయం అర్థమైంది అతనికి. స్టాఫ్‌లోనూ, వీరాస్వామిలోనూ వచ్చిన మార్పుకి కారణ మేమిటో తెలిసిపోయింది.

పేపరు మొదటి పేజీలో పెద్ద అక్షరాలతో "మంత్రి భీమన్నస్వామి రాజీనామా!" అని ఉంది.

మనిషికి మంత్రదండం లాంటి మంచి పదవి ఉంటే అతను లేక అతని సహచరులు కూడా చేసే తప్పుడు పనుల నుంచి ఆ మంత్రదండం కాపాడుతుంది. ఆ మంత్రదండం పోయిన రోజు తప్పుడు పని చేయడానికి భయపడతాడు.

అసలు విషయం అర్థం చేసుకున్న సురేష్ నెమ్మదిగా నవ్వుకుంటూ తన పనిలో నిమగ్నమయ్యాడు. ★